## ఆయురారోగ్యాలు ప్రసాదించు స్వామీ!

-శాస్త్రోక్తంగా ముగిసిన పవిత్రోత్సవాలు



తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:

వైఖానస ఆగమోక్తంగా ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన మూడురోజుల పవిత్రోత్స వాలు బుధవారం సాయంత్రం పూర్ణాహుతితో ముగిశాయి. మూడురోజులు వేదోక్తంగా పలు రకాలుగా నిర్వహిం చిన అర్చకులు చివరగా ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మల యప్పస్వామి వారికి విశేష స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం యాగశాలలో వేదోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో చివరగా అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మంచిజరగాలని ఆకాంక్షిస్తూ గృహస్థభక్తులు ప్రార్ధించారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



## ఘనంగా వివి.గిరి జయంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 10 ప్రభాతవార్త ః

మాజీ రాష్ట్రపతి వివిగిరి జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, డీఆర్వో ఎం. శ్రీనివాస రావు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గొప్పతనాన్ని వివరించారు.



వివి. గిరి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

# కట్టుకున్న వాడే కడతేర్చాడు

## భార్యను కత్తితో నరికి హతమార్చిన భర్త
## అనాధలైన ఇద్దరు చిన్నారులు

వెదురుకుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త:

తళినకట్టిన భర్తే కాలయముడై కట్టుకున్న భార్యను కడతేర్చిన విచారకర దర్ఘటన బుధవారం దిగువ పల్లాలు పంచాయతీ, ఆళ్ళమడుగు హరిజనవాడలో చోటుచేసుకున్నది. ఏడుఅడగులు వెంట నడిచి జీవిత కాలం తోడు నీడగా వుంటానని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసి మూడుముళ్ళ బంధంతో ఒక్కటై తనలో సగం చేసుకున్న భర్తే కాలయముడై అతికిరాతకంగా కత్తితో నరికి హతమార్చి సంఘటన బుధవారం వెదురుకుప్పం మండలంలో చోటు చేసుకున్నది. కుటుంబసభ్యుల కధనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని దిగువ పల్లాలు పంచాయతీ, ఆళ్ళమడుగు హరిజ వాడకు చెందిన గోపాల్ కుమారుడు సోకయ్య (30) ఎస్ఆర్ పురం మండలం, ముద్దుకుప్పం హరిజనవాడకు చెందిన లీలా (27) ఆరేళ్ళ క్రితం వివాహం చేసుకున్నారు. ఆరేళ్ళ దాంపత్య జీవితానికి గుర్తుగా ఇద్దరు చిన్నారులు కలిగారు. సాఫీగా సాగుతున్న వీరి జీవితంలో గత కొంత కాలంగా వివాదాలు నెలకొన్నాయి. ఈ నేపధ్యంలో బుధవారం ఉదయం 8 గంటలకు సోకయ్య ఇంట్లో వున్న తన భార్య తలను నరికి రక్తగాయాలకు గురిచేశాడు. దీంతో ఆమె కుప్పకూలిపోవడంతో పరారయ్యాడు.



రక్తపుమడుగులో విలవిలలాడుతున్న లీలాను గమనించిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ గోపి సంఘటనా స్థలికి చేరుకుని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న లీలాను 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్ళాలని సూచించారు. ఈ క్రమంలో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో లీలా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటనపై కార్వేటినగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ గోపి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు దారితీసిన కారణాలు పోలీసుల విచారణలో వెళ్ళడికావాల్సి ఉంది. తల్లి మృతితో పిల్లలు అనాధలయ్యారు.

# పోలీసు ప్రతిష్ఠ పెంచేలా విధులు

**రెడ్ నుండి గ్రీన్ విలేజ్‌లుగా మారిన గ్రామాలు**
**గ్రీన్ విలేజ్‌లుగా కొనసాగేలా చర్యలు**
**రౌడీలపై పిడి యాక్ట్ నమోదు - గ్రేవ్ కేసుల చేధింపుపై ప్రత్యేక దృష్టి**
**- అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్**



పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:

పోలీసు శాఖ ప్రతిష్ఠ మరింత పెంచేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ బుధవారం చిత్తూరు, తిరుపతి జిల్లాలో పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో రామకుప్పం, బంగారు పాళ్యం, గుడిపల్లి, చిత్తూరు సిసిఎస్, రేణిగుంట, అలిపిరి, సత్య వేడు, డిబిసత్రం, ఎంఆర్‌పల్లి, బాలయ్యపల్లి, ఏర్పేడు, తిరుపతి ఈస్ట్, తిరుచానూరు, ఎస్వీయు క్యాంపస్, భాకరాపేట, చంద్రగిరి, గాజుల మండ్యం, నాయుడుపేట, తిరుపతి సిసిఎస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో జరిగిన గ్రేవ్ కేసులను త్వరితంగా చేధించాలని పోలీసులను ఆదేశించారు. గ్రేవ్ కేసుల చేధింపులో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గ్రేవ్ ప్రాపర్టీ కేసుల్లో వంద శాతం చేధింపు జరుగాలన్నారు. దొంగతనాలకు పాల్పడే ముఠాలపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. రౌడీల ఆగడాలను ఉపేక్షించకుండా వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రౌడీలపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. రేంజ్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాటు సారా రహిత జిల్లాలుగా మార్చడానికి పోలీసులు చేసిన కృషిని ఆయన అభినందించారు. అలాగే రెడ్ విలేజ్‌ల నుండి గ్రీన్ విలేజ్‌లుగా మారిన గ్రామాలు గ్రీన్ విలేజ్‌లుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారం అయ్యేలా శ్రమించాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగివెల్లి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్, చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, నాలుగు జిల్లాలో అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, ఇన్స్‌పెక్టర్లు వారి కార్యాలయాల నుండి పాల్గొన్నారు.

## పంటపొలాలపై ఏనుగుల దాడి



గజరాజుల దాడిలో ధ్వంసమైన చెరకుతోట

చౌడేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రకృతి కన్నెర్ర చేసి రైతులు గగ్గోలు పెడుతుంటే గజరాజుల మూలంగా కర్షకులు మరింత అప్పుల ఊబిలోకి నెట్టపడుతున్నారు. పంచాయతీ కేంద్రం పందిళ్ళపల్లికి సమీపంలో గల అగ్గార్లమిట్ట వద్ద రఘపతినాయుడుకు చెందిన పొలాల్లో మంగళవారం రాత్రి ఏనుగులు పడ్డాయి. దీంతో వాణిజ్య పంటలైన వేరుశెనగ, చెరకు పంటలను ధ్వంసం చేయడంతోపాటు తలదాచుకొనేందుకు నిర్మించుకొన్న షెడ్డును సైతం పనికిరాకుండా చేశారని రైతు రఘుపతినాయుడు వాపోయాడు. అతివృష్టి, అనావృష్టిల మూలంగా పంటలు దెబ్బతిని కష్టాల్లో వున్నామనీ, రుణభారం తీర్చుకొనేందుకు వాణిజ్య పంటలపై ఆశాలు పెట్టుకొంటే పంట చేతికందే సమయంలో గజరాజులు తన కొంప ముంచాయని ఆవేదన వ్యక్తం చేసాడు. వేరుశెనగ, చెరకు పంటలు దెబ్బతిని రూ. లక్షవరకు నష్టం వాటిల్లిందనీ, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు. ఇటీవల కాలంలో గజరాజులు పందిళ్ళపల్లి, చుక్కావారిపల్లి, మరుదుమలై అడవి ప్రాంతం శివార్లలో సంచరిస్తూ పొలాలను ధ్వంసం చేస్తున్నాయనీ, సంబంధిత అధికారులు స్పందించి వాటిని నిరోదించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## షార్ తొలి రాకెట్ ప్రయోగానికి 43 ఏళ్లు



తొలి ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ఎస్ఎల్‌వీ 3

శ్రీహరికోట (తడ), ఆగస్టు 10 ప్రభాతవార్త

శ్రీహరికోట నుంచి ఒక ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన రాకెట్ ప్రయోగం జరిగి బుధవారంతో 43 ఏళ్లు పూర్తయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఘనతను బుధవారం సగర్వంగా ప్రకటించింది. అంచలంచెలుగా ఎదిగిన ఇస్రోకు నూతన ఆశలను తీసుకొచ్చిన రోజుగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. 1979 ఆగస్టు 10న ఇండియన్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించారు. ఎస్ఎల్‌వీ3-ఈ1 పేరుతో ఈ రాకెట్ ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్స్ (ఆర్‌టీపీ) అనే ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించారు. అయితే అది విఫలమైంది. రోహిణి ఉపగ్రహాన్ని ఎస్ఎల్‌వీ అంతరిక్ష కక్ష్యలోకి చేర్చకపోయినప్పటికీ ఆ తర్వాత ఇదే శ్రీహరికోట నుంచి ఎన్నో విజయవంతమైన ప్రతిష్టాత్మకమైన ప్రయోగాలు కూడా చేపట్టారు. భారతదేశానికి గుండెకాయలాగా రాకెట్ ప్రయోగాలకు రాచబాటగా శ్రీహరికోట అభివృద్ధి చెందింది. ఎస్ఎల్‌వీ 3 సిరీస్‌లోని రెండో ప్రయోగం కూడా విఫలమైనప్పటికీ అనంతరం రెండు ప్రయోగాలను విజయవంతం చేశారు. ఆ తర్వాత అతిపెద్ద రాకెట్లను కూడా రూపొందించి స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను సైతం అంతరిక్ష కక్ష్యలోకి క్షేమంగా విడిచిపెట్టారు. ఇటీవల 6వ తరం రాకెట్ ఎస్ఎస్ఎల్‌వీ సిరీస్‌ను కూడా మొదలుపెట్టారు. దురదృష్టవశాత్తు ఆ ప్రయోగం విఫలమైనప్పటికీ సిరీస్‌లో మరిన్ని రాకెట్లను త్వరితగతిన రూపొందించి తయారు చేయడానికి సిద్ధమవుతున్నారు.

# పాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- పాడిరైతులకు గిట్టుధర కల్పించండి**
**- జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ఆదేశం**

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 10 ప్రభాతవార్త ః

జిల్లాలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా పాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ జగనన్న పాలవెల్లువ కార్యక్రమం అమలుపై సంబంధించి సంబంధిత అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డైరీ అభివృద్ధి కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో పాడి రైతుకు గిట్టుబాటు ధరతో ఆర్థిక భరోసా కల్పిస్తోందనీ, జగనన్న పాల వెల్లువ కేంద్రాలను జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు సర్వే చేయాలన్నారు. మరో వైపు పాడి రైతులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా పాలకు గిట్టుబాటు ధర, పాడి రైతుకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశ్యంతో జగనన్న పాల వెల్లువ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. గ్రామాల్లో ఆవులను, గేదెలను, మహిళా రైతులను గుర్తించాలని తెలిపారు. మొదటి దశలో వంద లీటర్లుకు తక్కువ కాకుండా ఎక్కువ ఉత్పత్తి కలిగిన గ్రామాల్లో ఏఎంసీయూలను ఏర్పాటు చేయడానికి ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదట దశలో పుత్తూరు, వడమాల పేట, నారాయణ వనం, ఎర్రవారి పాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలలో సర్వే పనులను మొదలు పెట్టాలని తెలిపారు. సర్వే చేసిన తర్వాత కలెక్టర్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సర్వే అయిన గ్రామాలలో రూట్ ఇన్‌చార్జి, మెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండల, గ్రామ స్థాయిలలో టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కొక్క ఆర్బీకేకి ఒక మహిళ డైరీ సహకారం సంఘం ఏర్పాటు చేసి వారి చేత బ్యాంకు ఖాతాను తెరిపించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి శంకరనారాయణ, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి దశరథ రామరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి దొరసాని, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఉమాదేవి, చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో మనోహర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యంలో కిరి కిరి!

## కూపన్లు అందక ఆందోళన

కోట,ఆగస్టు 10 ప్రభాతవార్త

ఉచిత బియ్యయం సరఫరా తీరు కార్డుదారులను అయోమయానికి గురి చేస్తోంది. కూపన్లు అందకపోవడమే కారణం. అందరికీ రేషన్ అందుతుంది.ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికారులు చెబుతున్నారు. కూపన్లు వస్తాయంటూ.. అవి రాని వారి పేర్లను వాలంటీర్లు నమోదు చేసుకువెళ్లుతున్నారు. బియ్యం పంపిణీ ప్రారంభించి వారం దాటినా..నేటికి కూపన్లు అందకపోవ డంతో కార్డు దారులు గందరగోళానికి గురువుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు నుంచి



ఉచిత బియ్యం సరపరా చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో వేలి ముద్ర నమోదుతో బియ్యం ఇచ్చే వారు. ఇప్పుడు కూపన్లు విధానం అమలు చేస్తున్నారు. గతంలో రేషన్ తీసుకున్న అందరికీ ప్రస్తుతం కూపన్లు అందలేదు. తమకు బియ్యం అందమోనన్న అనుమానం కూపన్లు రాని వారంతా వేదన వ్యక్తం చేస్తున్నారు. కూపన్లు కోసం కార్డు దారులు ఎదురుచూస్తున్నారు. ఉచిత బియ్యం పంపిణీకి ఇప్పుడు కొత్తగా ఒకే సారి రెండు నెలల కూపన్లు అందచేస్తున్నారు. ఆగస్టు నెలకు సంబందించి ఈనెల 17 లోగా తీసుకొవాలని చెబుతున్నారు. సెప్టెంబరు నెల కూపన్లు ఆనెలలో చూపిస్తే రేషన్ ఇస్తారంటున్నారు. ఇవి లేకుంటే సరకు ఇవ్వరని చెబుతున్న మేరకు కూపన్లు అందని వారంతా రెండు నెలల రేషన్ తమకు అందదేమోనని దిగులు చెందుతున్నారు.పాత పద్దతిలోని బియ్యం ఇచ్చి ఉంటే ఈ బాధలు ఉండేవి కావంటున్నారు.

**వివరణ:** తిరుపతి జిల్లా పౌరసఫరాలశాఖధికారి ఉదయభాస్కర్ ను ఫోన్‌లో ప్రభాతవార్త వివరణ అడగగా ఉచిత రేషన్ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జాతీయ ఆమర భ్రధత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) జాబితాలో పేర్లు ఉన్న కార్డుదారులందరికీ బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లాలో 5.50 లక్షాల కార్డులు ఉంటే 50 వేల మందికి కూపన్లు రాలేదన్నారు.పిఎంజెకేవై కింది ఉన్న వారికి రేషన్ వర్తిస్తుందన్నారు.

## చిలుక వాహనంపై నీలకంఠుని దివ్యదర్శనం

శ్రీకాళహస్తి,ఆగస్టు 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ వ్వరుని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఆలయంలో చక్కగా అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరుడు భక్తులకు చిలకవాహనంలో దర్శనమిచ్చారు.



### ఉష్ణోగ్రతలు
10/8/2022



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 36 డిగ్రీలు
- మదనపల్లి 30 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 36 డిగ్రీలు
- వెంకటగిరి 36 డిగ్రీలు
- గూడూరు 36 డిగ్రీలు

### బంగారం ధరలు
10/8/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,893

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,338

### కోడిగ్రుడ్ల ధరలు
10/8/2022



కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలు

**- జాతీయ జెండాల పంపిణీని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్**

చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి కావస్తున్న సందర్భంలో ప్రతి ఇంటిపై ఆగస్టు 13 నుండి 15వ తేదీ వరకు జాతీయ జెండాలను ఎగురవేయాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం ఇంటింటికి జాతీయ జెండాను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చిత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాలను మండల పరిషత్ కార్యాలయాలకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిపిఆర్‌సి షణ్ముగరామ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో మువెన్నల జెండా రెపరెపలు

**-300 అడుగుల జెండాతో భారీ ర్యాలీ**

శ్రీకాళహస్తి,ఆగస్టు 10 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం లోని నాలుగుమాడావీధులు బుధవారం మువన్నెల జెండాలతో రెప రెపలాడింది.వీధులు వందేమాతరం, జైభారతమాత అంటూ నినాదాలు మిన్ను ముట్టాయి. పాఠశాలల విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు నాయకులతో కిక్కిరిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు పార్టీ కార్యకర్తలతో ఆజాది అమృత్ మహోత్సవంను నిర్వహించారు. బేరివారి మండపం వద్ద ర్యాలిని ప్రారంభించే ముందు కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సమయంలో మన దేశ ఖ్యాతిని అభివృద్దిని ప్రపంచదేశాలకు చాటిచెప్పటానికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయం వర్ణించ నలవి కాదన్నారు.దేశమంతా ఓ పండువగా నిర్వహించుటకు దేశంలోని ప్రతిఇంటి మీద మువ్వనెల జెండాలను ఎగురవేయటానికి తీసుకున్న నిర్ణ యంతో ప్రతి ఇంటి మీదజెండా రెపరెపలాడుతుందన్నారు.

**300 అడుగుల జజెండా ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తిలో బుధవారం కోలా ఆనంద్‌కుమార్ సారద్యంలో నిర్వహించిన



ఆజాదికా అమృత్‌మహోత్సవానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాసరం రమేష్, కార్యదర్శి కిషోర్, నాయకులు గరికపాటిరమేష్‌బాబు, డిల్లీబాబు, పలువు పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులుతో ర్యాలీ నాలుగు మాడావీధుల్లో సాగింది.

# అభివృద్ధి..సంక్షేమం సిఎం జగనన్నతోనే సాధ్యం - ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సిఎం జగనన్నతోనే సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్జె భరత్ పేర్కొన్నారు. బుధవారం పిఎంకె తాండా, పంద్యాలమడుగు గ్రామాల్లో ఆయన గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజలకు అందుతున్నాయా



లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత సిఎం జగనన్నకే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తామన్నారు. అనంతరం పంద్యాలమడుగు హైస్కూల్‌లో నూతన మోటారు పంపు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, బాబురెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ లలిత మురుగేష్, సర్పంచులు శ్వేత రాంబాబు, మోహన్‌నాయక్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం ప్రారంభం

సదుం, ఆగస్టు10ప్రభాతవార్త

సదుంలోని దిగువ జాండ్రపేటలో కొత్తగా నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియాన్ని తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి బుధవారం ప్రారంభించారు.క్రీడలు పట్ల అందరు ఆసక్తి చూపాలని, మారుతున్న ఆహారపు అలవాట్లకు తట్టుకోవాలంటే తప్పని సరిగా వ్యాయామం చేయాలని,లేదంటే క్రీడల్లో పాల్గొనాలనిఆయన చెప్పారు.కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, వైకాపా నాయకుడు పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మస్తాన్, పవన్,కృష్ణమూర్తి,భానుప్రకాష్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు చేసుకోవాలి

రొంపిచెర్ల,ఆగస్టు10ప్రభాతవార్త

మండలంలోని రైతులు అందరు తాము సాగు చేసిన పంటలను ఈ పంట కింద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కోరారు. ఇందు కోసం గ్రామాలలోని సిబ్బందిని కలిసి ఈ -క్రాప్‌నందు నమోదు చేసుకోవాలని కోరాలని ఆయన బుధవారం చెప్పారు. ఈపంట నమోదు వల్ల సున్నావడ్డీ పంట ఋణం తీసుకోవచ్చునన్నారు. ఉచితంగా పంటల బీమాను పొందవచ్చునన్నారు. వ్యవసాయ సహాయకులు వెంకటరమణ నాయక్ వద్ద నమోదు చేసుకోవచ్చునని చెప్పారు.

## ఉన్నతపాఠశాలలో ఉద్యానవనం ఏర్పాటుకు కృషి



చౌడేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త

స్థానిక ఉన్నతపాఠశాలలో ఉద్యానవన ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పాఠశాల స్థలదాత డాక్టర్ పావులూరి మురళీనాయుడు అన్నారు. ఈమేరకు బుధవారం మామిడి, కొబ్బరి మొక్కలను పంపిణీ చేసారు. పావులూరి శ్రీనివాసులునాయుడు పాఠశాలకు స్థలాన్ని సమకూర్చారని స్థానికులు గుర్తు చేసారు. ప్రధాన దారికి సమీపంలో ఉద్యానవన ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. వెంకటశివయ్య, రఘు, మురళి, దేవదానం, రామచంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పచ్చదనం-పరిశుభ్రత భద్రత

గుడిపాల, ఆగస్టు 10 ప్రభాతవార్త:

ఆరోగ్యానికి పచ్చదనం-పరిశుభ్రత భద్రత అని స్థానిక సిఎన్ఆర్ కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ పేర్కొన్నారు. సిఎన్ఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం గుడిపాల పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్, ప్రిన్సిపల్ రామచంద్ర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు పాల్గొన్నారు.



## వైకాపా పాలనలో పోలీసు ప్రాణాలకే రక్షణ కరువు

చిత్తూరురూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైకాపా అరాచకశక్తుల నుండి సాక్షాత్తు పోలీసుల ప్రాణాలకే రక్షణ లేకపోతే సామాన్యప్రజల పరిస్థితి ఏమిటని తెలుగుదేశం పార్టీ నాయకులు బి.ఎస్.రాజసింహులు, సురేంద్రకుమార్, పులివర్తినాని, కోదండయాదవ్, మోహన్‌రాజ్‌లు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కొద్దిరోజుల క్రితం నంద్యాల డిఎస్పీ కార్యాలయంలో పనిచేసే ఓ కానిస్టేబుల్‌ను రౌడీ షీటర్లు అందరూ చూస్తుండగానే దారుణంగా వెంటాడివెంటాడి హత్యచేసిన, ఇప్పటివరకు నిందితులను పోలీసు అధికారులు పట్టుకోలేదంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత ఘోరంగా వున్నాయో తేటతెల్లం అవుతోందన్నారు. అలాగే కానిస్టేబుల్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్‌చేసారు.

## మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు తెలియజేయాలి

- పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.ఆనందరెడ్డి

చిత్తూరురూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:



దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని పివికెయన్ ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ డా.జి.ఆనందరెడ్డి తెలిపారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా పివికెయన్ ప్రభుత్వకళాశాల నందు భారత స్వాతంత్ర్య పోరాటఘట్టాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, భారతీయ సంస్కృతి, స్వాతంత్ర్యపోరాటంలో దేశనాయకుల పాత్ర వంటి అంశాలపై పోస్టల్‌ప్రదర్శనను కళాశాల బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలోఏర్పాటుచేసారు. న్యాయ నిర్ణేతలుగా డా. రుక్మిణి, రాజేశ్వరీ, శివశంకర్‌రెడ్డి వ్యవహరించగా అధ్యాపకులు మోహన్ బెహరా, మీరాసాహెబ్, భానుప్రకాష్, సుజన, శశికళ, హేమలత,భక్షు, రామ్మూర్తి, గోపినాయక్, హరిబాబు, చెన్నకేశవులు, మునయ్య, తేజోమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గేయరచయిత శంకరంబాడి సుందరాచార్య జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:



మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయరచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి వేడుకలను ఎన్‌సి సావిత్రమ్మ మహిళా కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసరు జి.ఉషారాణి, తెలుగు అధ్యాపకురాలు సజనిల ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షత వహించినకళాశాలప్రిన్సిపాల్‌డా. కె.మనోహర్ మాట్లాడుతూ మాతృభాష తమిళం అయినా, తెలుగుభాషపై మక్కువ కలిగి మా తెలుగుతల్లికి మల్లెపూదండ అనే గీతాన్ని తెలుగుజాతీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా అద్భుతంగా రచించారన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్‌కు కంప్యూటర్ వితరణ

కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని వసనాడు ప్రభుత్వ హైస్కూల్‌కు బుధవారం కుప్పంకు చెంది బెంగళూరులో స్థిరపడిన ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ ఆర్ ఎన్ రామలింగం ఉచితంగా కంప్యూటర్‌ను అందజేశారు. విద్యార్థుల అవసరార్థం తనవంతు సాయం అందించానని ఆయన పేర్కొన్నారు. ఏటా రామలింగం వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తెలుగు జాతి వెలుగురేఖ శంకరంబాడి

పలమనేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:



తెలుగు జాతికి శంకరంబాడి సుందరాచారి వెలుగురేఖ వంటివారని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు పేర్కొన్నారు.బుధవారం శంకరంబాడి సుందరాచారి జయంతి కార్యక్రమాన్ని కళామందిరంలో ఘనంగా నిర్వహించారు.తెలుగుతల్లి విగ్రహం ముందు శంకరంబాడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు కార్యక్రమాల ఆరంభంలో దైవప్రార్థనకు బదులుగా మా తెలుగు తల్లికి మల్లె పూదండ గేయాన్ని పాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప,సుందర్శనాచారి,శివశంకర్‌రెడ్డి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం డిగ్రీ కాలేజ్‌లో ప్రాంగణ ఎంపికలు

కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త



కుప్పం డిగ్రీ కాలేజ్‌లో బుధవారం క్యూస్ స్పైడర్స్ సంస్థ అధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బిఎస్సీ (సిఎస్) విద్యార్థులు 21మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 17మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, పిఒ సుమయా, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పిఇఎస్ వైద్యకళాశాలలో రీసెర్చ్ మెథడాలజీ వర్క్‌షాప్

కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త



కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో రీసెర్చ్ మెథడాలజీ వర్క్‌షాప్ -2022ను డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు రోగి సంరక్షణలో మెరుగుదల, విద్యా నాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఈవర్క్‌షాప్‌లో 150మంది పిజి వైద్య విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ మరియు హెచ్ఒడి డా॥ చిత్ర నాగరాజ్, డా॥ ప్రవీణ్‌కుమార్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపి మాధవ్ వ్యవహారంలో కులరాజకీయాలు వద్దు

- తెదేపా కురబ సంఘం నేతలు - కురబలను ఆదుకుంది చంద్రబాబే !!



కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

హిందూపురం ఎంపి గోర ంట్ల మాధవ్ వ్యవహారంలో కావాలని కొంతమంది కుల రాజకీయాలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ కురబ సంఘం నేతలు రామచంద్ర, రాజగోపాల్, వేలు తదితరులు పాల్గొన్నారు. బుధవారం కుప్పం తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కురబకులస్తులను రాజకీయంగా అన్ని విధాలా చంద్రబాబునాయుడు ఆదుకున్నారన్నారు. కమ్యూనిటీ భవనంకు స్థలం, నిధులు మంజూరు చేయించారన్నారు. కుప్పంలో మంగళవారం నిరసన తెలిపిన కుప్పం నేతలతో కొంతమంది తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్లినవారేనన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహరించిన తీరు దారుణమని రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. సమావేశంలో నేతలు నాగభూషణం,గంట్లప్పగౌడు,నాగభూషణం,అశోక్‌కుమార్,భాను,సుబ్బు,పన్నీరు, కదిరప్ప పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంఘ అధ్యక్షులుగా పిజి సెల్వం



కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

కుప్పం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా పిజి సెల్వం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎన్జీఒ భవనంలో ఎన్నికలు జిల్లా అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాజేంద్రన్‌ల సమక్షంలో నిర్వహించారు. కార్యదర్శిగా గణేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా కలీంసాబ్, కోశాధికారిగా రఘునాథం, ఉపాధ్యక్షులుగా రామచంద్రన్, నవాబ్, వెంకటేష్, సుబ్రమణ్యంనాయుడు, జానకిరాంతో పాటు సభ్యులను ఎను ్నకున్నారు.

## కుప్పం రజక సంఘం కార్యవర్గం ఎన్నిక



కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

...క సంఘనూతన అధ్యక్షుడిగా నరసింహులును ఎన్నుకున్నారు. బుధవారం నియోజకవర్గ ...రంగనాథ్ అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథలను ఎన్నుకున్నారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు సిఆర్ మోహన్ నేతృత్వం వహించారు.

# ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తపాలా ఉద్యోగుల సమ్మె

సదుం ఆగస్టు10ప్రభాతవార్త

కేంద్రంలోని ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్న తపాలాశాఖను ప్రయివేటీకరించేందుకు చర్యలు తీసుకుంటోందని అందుకు వ్యతిరేకంగా సదుంలో ని తపాలా కార్యాలయ సిబ్బంది బుధవారం సమ్మె చేశారు. కార్యాలయం వద్ద నిరశన తెలిపారు. ప్రయివేటీకరణకు సంబందించి చేపట్టబోయే తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. నోడల్



డెలివరీ సెంటర్లను రద్దు చేయాలని,జీడీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలని, ఉద్యోగులకు పింఛను సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సదుం,తాటిగుంటపాలెం, బూరగమంద, చెరకువారిపల్లె,నడిగడ్డ, గొంగివారిపల్లె, రెడ్డివారిపల్లె, గాండ్లపల్లెల తపాలా కార్యాలయాల బీపీఎంలు, ఏబీపీఎంలు రమేష్, నాగబూషణ, నాగరాజ, వెంకటరమణారెడ్డి,ఆయేషా, ఉమాపతి,రామయ్య, లక్ష్మి, విక్ర ం తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట,కోట,వెంకటగిరి ,బాలాయపల్లి దొరవారిసత్రం,

## టీడీపీ పూర్వవైభవం కోసం కృషి

సూళ్లూరుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త



సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎంపీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూరల్ పరిధిలోని నేతలు, కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, పార్టీ రూరల్ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, పాకం వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశంలో అభివృద్ధి పనులపై చర్చ

తడ, ఆగస్టు 10 ప్రభాతవార్త



తడ మండల నాల్గవ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఎంపీపీ కొళవి రఘురెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా జరుగుతున్న పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కుప్పంపాటి వెంకటేష్, చిన్నప్పన్ రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ రామయ్య, పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## స్థల వివాదంలో మహిళకు గాయాలు

చిల్లకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని ఓడూరు గ్రామ పంచాయితీలో ఉన్న పున్నపువారిపాళెం గ్రామంలో ఎస్‌కె రంతుల్లా,చిట్టేటి నారాయణరెడ్డి మధ్య కొంత స్థలం వద్ద వివాదం నెలకొంది. అయితే గత కొద్ది రోజుల నుండి వీరిద్దరి మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇటీవల చిల్లకూరు ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి ఇరువురు ఫిర్యాదు చేసుకోగా వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సర్ది చెప్పి ఇరువర్గాల గొడవ పడకుండా ఉండాలని హెచ్చరించారు. అయితే బుధవారం ఉదయం చిట్టేటి నారాయణరెడ్డి మురుగు నీరు పోయేందుకు గుంట లోడుతుండగా రహమ్‌తుల్లా పనికి ఆటంకం కలిగించడంతో ఇద్దరు మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ సందర్భంగా రహమంతుల్లా భార్య షాకిలా అడ్డురావడంతో రాయిపడి గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం గూడూరుకు తరలించారు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, చిట్టేటి నారాయణరెడ్డి, వంశీరెడ్డిల మీద కేసు నమోదు చేశారు.

## పేటలో యదేచ్ఛగా మట్టితరలింపు ...

నాయుడుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణాను నిర్మూలించాలన్న ధృడసంకల్పంతో పనిచేస్తుంటే నాయుడుపేట లో పోలీస్, రెవెన్యూ, ఎన్ ఈ బి అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతు న్నాయి. నాయుడుపేట మండలంలోని అయ్యప్పరెడ్డిపాళెం గ్రామం నుండి కొంతమంది అక్రమార్కులు మట్టిని అక్రమంగా నాయుడుపేటకు తరలిస్తున్నా సంబంధితశాఖల అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. నాయుడుపేటలో ఇళ్ళప్లాట్లు చదునుచేయుటకు మట్టికి మంచి గిరాకి ఉండటం, ట్రాక్టరు మట్టి 1000 నుండి1500 వరకు పలకడంతో అక్రమార్కుల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. అయ్యప్పరెడ్డిపాళెం గ్రామసమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల నుండి కొంతమంది అక్రమార్కులు మట్టిని భారీయంత్రాలతో నాయుడుపేటకు తరలిస్తూ లక్షలరూపాయలు దోచుకుంటున్నారు.నాయుడుపేట కేంద్రంగా ఏదోఒక చోట మట్టి,గ్రావెల్,ఇసుక ప్రతినిత్యం అక్రమ రవాణా జరుగుతున్నా నియంత్రించడంలో అధికారులు విఫలమౌతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ రవాణాను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

# వల్లిపేడులో గడప గడపకు మన ప్రభుత్వం

చిల్లకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం సంతోషదాయకమని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ అన్నారు.బుధవారం మండలంలోని వల్లిపేడు గ్రామ పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతు పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలు గురించి ప్రతి ఇంటికి వెళ్లి లబ్ది పొందారా లేదా అని తెలుసుకున్నారు. అదే విధంగా పల్లమాల,వల్లిపేడు గ్రామాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ఆ రెండు గ్రామాలకు 20 లక్షల రూపాయాలతో అభివృద్ది పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీటి కోసం మరో 20 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకొని సంబంధిత శాఖ అధికారులకుసమాచారం చేరవేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఓడూరు యమునమ్మ,జడ్‌పిటిసి మన్నెం



శ్రీనయ్య,ఎంపిడిఒ విష్ణు, తహసిల్దారు జి స్వర్ణ, ఎంపిటిసి పోలిబోయిన చెంగయ్య,సర్పంచ్ దార్ల వెంకటరమణయ్య,వైసిపి నాయకులు పరంధామిరెడ్డి,చిట్టేటినారాయణ,ఎద్దలమధుసూదనరెడ్డి,దిలీప్ కుమార్‌రెడ్డి,ఎస్ఐసుధాకర్‌రెడ్డి,సచివాలయసిబ్బంది,వాలింటర్లుపాల్గోన్నారు

## ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి అమర్చిన ట్రాన్స్‌కో అధికారులు

'వార్త'కు స్పందన



పాలసముద్రం, ఆగస్టు 10 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం వెంగ్రాజుకుప్పం పంచాయతీ గుట్టమీద హరిజనవాడ గ్రామ సమీపంలో విద్యత్ స్తంభానికి కింద భాగంలో అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాన్స్‌కో అధికారులు స్పందించి పైకి అమర్చారు. గుట్టమీద హరిజనవాడ గ్రామ రహదారికి ప్రక్కన వున్న ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభంకు కిందనే అమర్చి వున్న విషయం'ప్రభాతవార్త'లోప్రచురితమైంది.ఈ వార్తకు స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ స్తంభంకుకిందవున్నట్రాన్స్ ఫార్మర్‌నుపైకిఅమర్చి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకొన్నారు. ఏళ్ళతరబడి వున్న సమస్య పరిష్కారం అయ్యిందని గ్రామస్తులు 'ప్రభాతవార్త'కు కృతజ్ఞతలు తెలిపారు.

## కోట కోర్టు న్యాయమూర్తిగా భరత్‌కమల్

కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త

కోట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా భరత్‌కమల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తొలిసారిగా న్యాయమూర్తిగా కోట కోర్టులో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఒంగోలుకు చెందిన భరత్‌కమల్ ఎస్‌వీ యూనివర్శిటీలో బీఎల్ పూర్తి చేశారు. తొలిసారి న్యాయమూర్తిగా కోట కోర్టులో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు న్యాయమూర్తి భరత్‌కమల్‌ను అభినందించారు.

## శ్రీమహాలక్ష్మీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త



కోట మండలం గూడలి పంచాయతీ దక్షిణపాలం గ్రామంలో బుధవారం శ్రీమహాలక్ష్మీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక పూజ లు నిర్వహించారు.గణపతిపూజ,స్వస్తివచనం,అఖండప్రార్ధన, నవగ్రహమండపారాధన,ప్రధాన కలశ స్థాపనకు లక్ష్మీ గణపతిపూజ నిర్వహించారు.గూడలిఉపసర్పంచ్ విజయసారధిరెడ్డి పాల్గొన్నారు.

## కోట మండల ఆమ్ ఆద్మీ పార్టీ కమిటీ ఏర్పాటు

కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త

కోట మండలంలో బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ మండల కమిటీని నియోజకవర్గ కన్వీనర్ అప్పంగారి జయపాల్ నియమించారు. కోట మండల కన్వీనర్‌గా వావిళ్ల ఏడుకొండలు, కోకన్వీనర్‌గా ముత్యాలపాటి మల్లికార్జున్‌లను నియమించారు. తిమ్మానాయుడుపాలెం గ్రామంలో దయాకర్‌ను నియమించారు. త్వరలోనేమండల స్థాయిలో, గ్రామస్థాయిలోనూ కమిటీలను నియమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటరమణ, సాయి, కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి మాధవ్‌పై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు

-మాజి ఎఎంసి చైర్మన్ పి.రాజేశ్వరరావు

వెంకటగిరి. ఆగస్టు 10 ప్రభాతవార్త

ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని మాజీ ఎంసి చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు తెలిపారు.మహిళలను వేధించిన ఎంపి మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక క్రాస్‌రోడ్డులో బుధవారం టిడిపి నేతలు రాస్తారోకో నిర్వహించారు. మాధవ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టారు. వైసిపి పార్టీకి చెందిన అనేకమంది ప్రజాప్రతినిధులు మహిళలను వేధిస్తుంటే వారిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఎంపి తప్పుచేసి దాన్ని కప్పిపుచ్చుకునేందుకు అందరిపై అబాంఢాలు వేస్తున్నట్లు విమర్శించారు. వీడియోల ఆధారం ఉంటే ఆయనపై చర్యలు చేపట్టలేదన్నారు. ఆయనను వెంటనే ఎంపి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ కమ్మకులస్తులు తనపై అభాండాలు వేసినట్లు వారిని బూతులు తిట్టడం దారుణమన్నారు. ఆయన చేసిన తప్పు తేట తెల్లమైందన్నారు. ఆయనపై చర్యలు తీసుకునేవరకు పోరాటం ఆదన్నారు.కాగా ఎంపి మాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయనీయకుండా పోలీసులు అడ్డుకుని టిడిపి నేతలను పంపివేశారు. రాస్తారోకోలో టిడిపి నేతలు పి.విశ్వనాదం, సుధాకర్, ఎం బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ ఇళ్ళను పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేట రూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త ;



ఓజిలి మండలంలోని గ్రద్దగుంట ఎస్టీకాలనిలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనినీ సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య బుధవారం పరిశీలించారు.అనంతరం ఎస్టీకాలనిలో నెలకొన్న సమస్యలను అక్కడ ఉన్న స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జగనన్న కాలనిలో స్లాబ్‌లెవల్‌లో ఉన్న 26 కాలనీ ఇళ్ళను త్వరితగతిన పూర్తిచేయించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గ్రామాల్లో ప్రజల అభివృద్ధే ధ్యేయంగా జగన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డిఓ రోజ్‌మాండ్, హౌసింగ్ ఈఈ మోహన్‌రావు, డిఈ దశయ్య, ఎంపిడిఓ రజినికాంత్,తహసిల్దార్ లోథర్,ఏఈలు,జడ్పిటిసి సభ్యులు,రవీంధ్రర్‌రాజు,కట్టా రమణారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,హరనాద్‌రెడ్డి,ప్రసాద్,తదితర నాయకులు,కార్యరక్తలు ఉన్నారు.

## ఘనంగా దివంగత రాష్ట్రపతి వివి గిరి జయంతి

గుడుపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త



ద్రవిడ వర్సిటీలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్య క్రమంలో భాగంగా బుధవారం దివంగత రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ వివి గిరి చిత్రపటానికి పూజలు నిర్వహించి ప్రసంగించారు. కార్యక్రమంలో వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**శాంతిపురం :** మాజీ రాష్ట్రపతి వివి గిరి 128వ జయంతిని మండల కార్యాలయం వద్ద నిర్వహించారు. వివి గిరి చిత్రపటానికి పూజలు చేశారు. జడ్పీటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పట్టాభి, మురళీమోహన్‌రెడ్డి, రవి, ఎంపిడిఒ హేమమాలిని, నంజుండరావు, రవినాయక్, మధు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి - చౌడంపల్లి గ్రామస్తులు

శాంతిపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త



మండలంలోని చౌడం పల్లి గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామస్తులు బుధవారం తహశీల్దార్ లోకేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. గ్రామంలోని రెవెన్యూ సర్వే నెం 13-2లో 1.60సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని అయితే ఈ భూమిని దండికుప్పంకు చెందిన లక్ష్మి అనే మహిళ పేరిట ఉన్నట్లు అడంగల్‌లో వస్తోందన్నారు. అయితే సదరు లక్ష్మి కుటుంబానికి గ్రామ రెవెన్యూ పరిధిలో భూములు 15 ఎకరాలు ఉన్న నేపథ్యంలో చౌడంపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ భూమి 1.60 సెంట్లలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.

## కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం - ఒకరి అరెస్టు

గుడిపాల, ఆగస్టు 10 ప్రభాతవార్త:

అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని గుడిపాల పోలీసులు అరెస్టు చేసి అతని నుండి 212 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొన్నారు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు మండలంలోని ఎగువ పిళ్ళారికుప్పం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులను అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు పోలీసులు కార్తిక్(25) అనే యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను తాము కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లుపేర్కొనడంతోఅతనినుండి212టెట్రా మద్యం ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారన్నారు. మరో వ్యక్తి సంగీత్‌కుమార్ పరారీ అయ్యాడన్నారు. ఈ మేరకు కార్తిక్‌ను అరెస్టు చేసిరిమాండ్‌కు తరలించి పరారీలో వున్న సంగీత్‌కుమార్ కోసం గాలింపు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పిఎఫ్ సొమ్ము తిరిగి ఇవ్వడంలో ఇంత జాప్యమా!

**- కలెక్టరేట్ ఎదుట ఎస్టీయు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ధర్నా**



చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త: ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి పొదుపు చేసుకొన్న మొత్తాలను తిరిగి ఇవ్వడంలో నెలల తరబడి జాప్యం జరుగుతుండంపై నిరసిస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ఎస్టీయు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు పెద్దిరెడ్డి దేవరాజులురెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో తమకు పనికి వస్తుందనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పిఎఫ్, ఎపిజిఎల్ఐ పథకాల్లో పొదుపు చేసుకొంటారన్నారు. అయితే ప్రస్తుతం గతంకు భిన్నంగా ఈ మొత్తం నుండి రుణం తీసుకోవడానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడె మోహన్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాల నుండి డిఎ బకాయిలను ప్రభుత్వం ఏకపక్షంగా ఉపసంహరించడం న్యాయం కాదన్నారు. మెడికల్ బిల్లుల మంజూరు కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రజలు ప్రభుత్వంలో అంతర్భాగమని వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగులకు చేయూత నిచ్చి వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై వుందన్నారు. కొంతమంది అధికారుల అత్యుత్సాహం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉద్యమ తీవ్రత పెరుగకముందే దీనికి ఉపశమన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు పురుషోత్తం, ఉపాధ్యక్షుడు లోకనాథరెడ్డి, జిల్లా నాయకులు మందన్‌మోహన్‌రెడ్డి, డివిజన్ల కన్వీనర్లు మురళి, యువరాజు, రమేష్‌కుమార్‌రెడ్డి, శంకర్, నాయకులు రమణారెడ్డి, చంద్రన్, పవన్‌కుమార్‌రెడ్డి, వెంకటరత్నం, రాధాకుమారి, శ్రీనివాసులు, కమలాపతి, ఆయూబ్‌ఖాన్, వేణుగోపాల్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎస్టీయు నాయకులు డిఇఒ శ్రీరామ్ పురుషోత్తంను కలిసి వినతిపత్రం అందజేశారు.

# గోబ్యాక్ నినాదాలతో గడపగడప

**-సమస్యలు వినకుండా జారుకోవడం బావ్యం కాదు**

**-ఎమ్మెల్యే తీరుపై వైసీపీ ఎంపిటీసీ విమర్శలు**





సత్యవేడు, ఆగస్టు10, ప్రభాతవార్త: గోబ్యాక్ నినాదాలతో ఎమ్మెల్యే ఆదిమూలంకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. శ్రీసిటీకి అనుకూలంగా వారు చెప్పింది చేసుకుపోతు సొంత పార్టీ నేతలను పట్టించుకోకుండా సమస్యలను గాలికొదిలేశారని చెరివి ఎంపిటీసీ రామయ్య విమర్శించారు. బుధవారం చెరివి పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చెరివి పంచాయతీ పరిధిలోని మాదనపాళెం పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడకు చేరుకున్న ఎంపీటీసీ రామయ్యను మండలపార్టీ అధ్యక్షుడు సుశీల్‌కుమార్ రెడ్డి ఆహ్వానించారు. అందరు ప్రసంగం అనంతరం సమస్యలపై ప్రసంగించేందుకు రామయ్య మైక్ అందుకోవడంతో వెంటనే వేదికపైనున్న ఎమ్మెల్యే ఆదిమూలంతో పాటు నాయకులు అందరు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో ఎంపీటీసీ వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గడగడపకు వెళ్లారు. ఎమ్మెల్యే పూర్తిగా శ్రీసిటీ అనుకూలంగా వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక వైకాపా ఎంపీటీసీగా సమస్యలను విన్నవిస్తున్నా పట్టించుకోకుండా ఎమ్మెల్యే ఇలా ప్రవర్తించడం భావ్యంకాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎంపీటీసీపై చర్యలకు సిపార్సు**

ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేయడాన్ని తప్పుగా పరిగణించి ఎంపీటీసీ రామయ్యపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డికి సిపార్సు చేయనున్నట్లు మండల పార్టీ నాయకులు ప్రకటనలో తెలిపారు. ఆధిపత్యం కోసం ఎంపీటీసీ ఇలా ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# కుప్పంలో చంద్రబాబు రాజకీయ జీవితానికి చరమగీతం పాడుతాం

**- ఎమ్మెల్సీ..జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్**



కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త : కుప్పం నియోజకవర్గంలో తెదేపా అధినేత చంద్ర బాబు నాయుడు రాజకీయజీవితానికి అసెంబ్లీ ఎన్నికల్లో చరమగీతం పాడతామని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధిని చేసి చూపి ప్రజలనుంచి ఓట్లు అడుగుతామని కుప్పాన్ని అభివృద్ధి చేసేదాకా నిద్రపోయేది లేదని స్పష్టం చేశారు. కుప్పంలో రానున్న ఏడాది కాలంలో ఎలా అభివృద్ధి చేయాలో చేస్తామని అప్పుడు ఎవరెవరు ఏం చేశారో అనేందుకు తాను సమాధానంచెబుతానన్నారు. 2019లో వైకాపా అధికారంలో వచ్చాక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల సూచనలతో ప్రజలకు మేలు కలిగించే ఓట్లు అడుగుదామనే దిశగా అడుగులు వేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కుప్పంను రెవెన్యూ డివిజన్‌గా సాధించుకున్నామన్నారు. గతంలో పెన్షన్లు కావాలంటే దేశం నేతలకు ఇష్టం వస్తేనే ఇచ్చేవారన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో నేనేసిన రోడ్లు, నీళ్ల అనేవారన్నారు. మూడుసార్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ఎందుకు రెవెన్యూ డివిజన్ చేయలేదని ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి చొరవతో 66కోట్ల నిధులు సాధించామన్నారు. మంజూరైన నిధుల్లో ప్రతి రూపాయి ప్రజలకు కనబడేలా చూపిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు మునస్వామి, హఫీజ్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా చంద్రబాబే సిఎం : అమరనాథరెడ్డి



బైరెడ్డిపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని మాజీ మంత్రి అమరనాథరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బైరెడ్డిపల్లెలో తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు భువనచంద్రగౌడ్ స్వగృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 30 సంవత్సరాలు అధికారం మాదేనని ధీమాగా వున్నా వైకాపా మూడేళ్ళలోనే పరిపాలనలో విఫలమై చతికిల పడిందని విమర్శించారు. ఈ సమావేశంలో కిషోర్‌గౌడు, పాతపేట సుబ్బు, భువనచంద్రగౌడు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసీలు పాల్గొన్నారు.

**వార్తకు స్పందన**

# అన్న భూమిని అమ్మేసిన సంఘటనలో... పోలీసుల అదుపులో నిందితులు!

బైరెడ్డిపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త : అన్న భూమిని అమ్మేసిన తమ్ముడు అనే శీర్షికన బుధవారం వార్తలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై వెంటనే స్పందిం చిన బైరెడ్డిపల్లె సబ్‌ఇన్స్‌పెక్టర్ వెంకట నరసింహులు భూమిని కొనుగోలు చేసిన షాదిక్ అలీ, అతని తమ్ముడు సిక్బత్‌ను బుధవారం ఆదుపులోని తీసుకుని విచారిస్తు న్నారు. రఫీ ఇంటిని ధ్వసం, భూమిని చదును చేసి, విలువైన 7హెచ్‌పి కరెంటు మోటారు, వైర్లు, స్టార్టర్లు, గ్యాస్ సిలిండర్లు ధ్వసం చేశారని, దీనిపై ఆగ్రహించిన ఎస్ఐ ఇద్దరినీ పిలిపించుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వంతో రాష్ట్ర ఆరోగ్య మిత్ర సంఘం చర్చలు విఫలం

**- నేడు ఒక రోజు విధులకు బంద్- కార్యాలయాల ముందు నిరసన**

**- అత్యవసర సేవలు మాత్రం యథాతథం - రాష్ట్ర కార్యదర్శి టి. ప్రభావతి**

తిరుపతి నగరం, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఆరోగ్య మిత్ర సంఘం ప్రతినిధులు జరిపిన చర్చలు విఫలం అయినట్లు ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి టి. ప్రభావతి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో 16 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ పథకం అభివృద్ధి, ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి క్యాడర్, ప్రమోషన్లు రాక, కనీస వేతనం అమలు చేయక పోవడం, తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత వైద్యాశాఖాధికారులతో తమ యూనియన్ సంఘం పలు దఫాలు చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా గురువారం ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది విధులు బహిష్కరిస్తామని ఆమె ప్రకటించారు. అత్యవసర సేవలు మాత్రం యథావిధిగా కొనసాగతాయని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది ప్రధాన సమస్యలు, క్యాడర్, కనీసం వేతనం, జీవో నెంబరు 28 సవరణ, పీహెచ్‌సీ మిత్రాలను పీహెచ్‌సీలోనే కొనసాగేలా, ట్రావెలింగ్, అలవెన్స్ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యశ్రీ కార్యాలయాల ముందు విధులు బహిష్కరించి గాంధేయ మార్గంలో మౌనంగా నిరసన తెలపనున్నట్లు ఆమె వెల్లడించారు. అయితే అత్యవసర పరిస్థితులు మాత్రం యథావిధిగా కొనసాగసాగుతాయని చెప్పారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

# పాఠశాల నూతన భవనానికి భూమిపూజ

సత్యవేడు, ఆగస్టు10, ప్రభాతవార్త: నాడు నేడు కార్యక్రమంలో భాగంగా చెరివి పాఠశాల నూతన భవనానికి ఎమ్మెల్యే ఆదిమూలం బుధవారం భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అక్కడకు విచ్చేసిన ఆయన చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చెరివి గ్రామం నుంచి సబ్‌స్టేషన్ వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. అనంతరం మాదనపాళెంలో సమావేశానికి హజరైన ఆయన గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అభివృద్ధికి ఏమాత్రం ఇబ్బంది లేకుండా జగన్‌మోన్‌రెడ్డి నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ , జడ్పీటీసీ విజయలక్ష్మీ, నాయకులు మాజీ జడ్పీటీసీ బీరేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవం

తిరుపతి(విద్య), ఆగస్టు 10 ప్రభాతవార్త: రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఏపిసిసి ఆదేశాల మేరకు తిరుపతి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డీసీసీ ప్రెసిడెంట్ ప్రమీలమ్మ గారి అధ్యక్షతన ఆజాదీకా అమృత్ మహోత్సవ యాత్ర రెండో రోజు బాలాజీ కాలనీ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలభారత్ ఓబీసీ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు నన్నేఖాన్, సీనియర్ నాయకులు వెంకట నరసింహులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సిద్ధయ్య, పట్టణ ఎన్ఎస్ఐ నాయకులు జావేద్, మహిళ నాయకురాలు సుప్రియ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, పట్టణ కార్యదర్శి ప్రేమ్‌నగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్‌లో సాయినాధుడికి క్షీరసంప్రోక్షణ

చంద్రగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త: శ్రీవిద్యానికేతన్ విద్యాస్థల ఆవరణలో బుధవారం తన ఇష్టదైవమైన షిరిడీ నాధుడికి శ్రీవిద్యానకేతన్ విద్యా సంస్థల అధినేత మంచు మోహన్‌బాబు విశేష పూజలు నిర్వహించారు. తన ఇష్టదైవం షిరిడీ సాయినాధుడి ఆలయ నిర్మాణం, విగ్రహప్రతిష్టకు పూనుకుని త్యంత భక్తిప్రత్తుల నడుమ పూర్తి చేశారు. రుత్వికులు శాస్త్రోక్తంగా క్షీరసంప్రోక్షణ గావించారు. ఉదయం గణపతి పూజ, తన కుటుంబ సభ్యులతో కలసి హోమపూజలకు అవసరమైన పూజా సామగ్రిని యాగశాల వద్దకు తీసుకువచ్చారు. ఈ క్రమంలో మక్కామల శ్రీదర్ స్వామి వారు మోహన్‌బాబు దంపతులచే సంకల్పం చేయించారు. తదుపరి యాగశాలలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అగ్నిప్రణయ ం, ఉంభారాధన, ఉక్త హోమం, సర్వదేవార్చన, హౌత్రప్రశంస, మూర్తిహోమం, నీరాజనం, సమర్పించారు. ఉదయం 11 గంటలకు గణపతి విగ్రహం దాన్యాధివాసంలో క్షీరాధివాసం (క్షీరసంప్రోక్షణ) క్రతువులు నిర్వహించారు.

# ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలి : జూపూడి



తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 10 ప్రభాతవార్త: భారతదేశంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని, అదేసమయంలో స్వాతంత్ర్య సమరయోధుల్లో వుండేటువంటి నిబద్ధతను అలవర్చుకోవాలని ఏపీ రాష్ట్రప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కరకంబాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగిన స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా "వే ఫౌండేషన్" ఆధ్వర్యంలో తలపెట్టిన 70 కార్యక్రమాలలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జెఏసీ ఛైర్మన్ డాక్టర్ యలమంచలి ప్రవీణ్, ప్రగతి రమణ, రాజశేఖర్, యమలీల సుదర్శన్, ఫౌండేషన్ సభ్యులు థామస్, పాఠశాల హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముందుజాగ్రత్తలు పాటిస్తే క్షయ వ్యాప్తి చెందదు



శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త : క్షయవ్యాధికి సంబంధించి ముందు జాగ్రత్తలు పాటిస్తే క్షయను కట్టడి చేయటం సులభమని డాక్టర్ సతీష్ అన్నారు. బుధవారం కేంద్ర పరిశీలక బృందం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో క్షయ నియంత్రణ అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటి ఇక్కడి డాక్టర్లు, సిబ్బందితో సమీక్షించారు. పలు సూచనలు చేసారు. సీడ్‌ఇండియా టీబి ఐపిసి ప్రాజెక్టు సారధ్యంలో కన్సల్టెన్సి ప్రతినిధులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హెఐవి, టిబి వ్యాప్తికి సంబందించి వివరిస్తూ కట్టడి చేయటం మన చేతుల్లోనే ఉందని వివరించారు. అయితే ఈ వ్యాధులకు సంబందించి జనంలో అవగాహన కల్పించటం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం రాజు, డాక్టర్ రమేష్, కన్సల్టెన్సికి చెందిన డాక్టర్ నారద, డిసిహెచ్ఓ డాక్టర్ విద్యాసాయి, మైక్రోబయాలజి అసిస్టెంట్లు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాప్లింగ్ వ్రెస్టిలింగ్ పోటీల్లో రజతపతకాలు



శాంతిపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త : కడపల్లి జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో జరిగిన గ్రాప్లింగ్ వ్రెస్టిలింగ్ పోటీల్లో రజతపతకాలు సాధించినట్లు హెచ్‌ఎం హరి, పిఇటి హేమలత తెలిపారు. కుమారి, రక్షిత, మౌనిక, సుమిత్ర, పవిత్ర లక్ష్మి అనే విద్యార్థినులు అండర్ - 15 విభాగంలో పాల్గొనగా కుమారి, రక్షితలు రజతపతకాలు సాధించారన్నారు. ప్రతిభచూపిన విద్యార్థినులు కుమారి, రక్షిత, మౌనికలు ఈనెల 19నుంచి ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థినులను సర్పంచ్ దండపాణి, సోమశేఖర్, ఎంఇఒ చంద్రశేఖర్ అభినందించారు.

# 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ మోడల్ కాలనీలో మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్ ఎస్‌డి హఫీజ్ అధ్వర్యంలో 150అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం 75వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో ప్రతి ఇంటా జెండా ఎగరవేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రం చిత్తూరులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు జాతీయ పతకాలను బైక్‌పై ధరించి దేశభక్తిని పెంపొందించే నినాదాలు రూపొందించుకొని నగరంలో బైక్ ర్యాలీ చేపట్టారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఎంఎస్ఆర్ సర్కిల్, డిఇఓ కార్యాలయం మీదుగా గాంధీ సర్కిల్‌కు చేరుకొంది. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జివి రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమశేఖర్‌నాయుడు, సహాధ్యక్షులు రెహనాబేగం, జిల్లా కార్యదర్శులు టి.దక్షిణామూర్తి, ఏకాంబరం, నాయకులు ఎంఎన్ శేఖర్, పి.సురేష్, జబరాజ్, పార్థసారధి, నాగరాజు, భానుప్రకాష్, సోహన్, గణేష్, వేణుగోపాల్, జయశ్రీ, సోమశేఖర్, బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం జెండా ర్యాలీ



బంగారుపాళ్యం, ఆగస్టు 10 ప్రభాతవార్త: జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం జాతీయ జెండాతో గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. 75 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శనగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ లలిత, ఎంపిడిఓ గౌస్‌భాషా, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అరుణశివప్రసాద్, ఎంఇఓ నాగేశ్వరరావు, సర్పంచ్ మురళి, ఉపాధ్యాయులు రమాదేవి, సంజీవి, ధనశేఖర్, మోహన్‌రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు. అలాగే డ్వాక్రా మహిళా సంఘాలచే జెండా ర్యాలీ నిర్వహించారు. బంగారుపాళ్యం, తగ్గువారిపల్లి, మొగిలి, మొగిలి వెంకటగిరి తదితర గ్రామాల్లో మహిళా సంఘ సభ్యులు జాతీయ జెండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మీరాభాయి, సిసి సుధాకర్‌రాజు, సంఘమిత్ర లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు..?



శాంతిపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త : సమస్యలు పరిష్కరించని మానిటరింగ్ సమావేశాలు ఎందుకని ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారులపై ధ్వజమెత్తారు. బుధవారం మండల కార్యాలయంలో మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ కాలనీల్లో తీవ్ర సమస్యలున్నాయన్నారు. వీధి లైట్లు, డ్రైనేజీల సమస్య ఉందన్నారు. మండలంలో దళితులపై దాడులు జరుగుతున్నా ఎందుకు కేసులు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. మండలంలో ఎస్సీ స్మశాన వాటికలకు దారి సమస్యలతో పాటు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని పరిష్కరించాలని అధికారుల్ని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలకు ఆదేశించారు. దళితులకు ఇస్తున్న విద్యుత్ బిల్లులతో అమ్మఒడి పథకంలో లబ్ది కలగడం లేదని ఈసమస్య పరిష్కరించాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ లోకేశ్వరరావు, ఎంపిడిఓ హేమమాలిని, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, జడ్పీటిసి శ్రీనివాసులు, ఎస్సై మునస్వామి పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు అరెస్టు



తిరుపతి క్రైం, ఆగస్టు 10 ప్రభాతవార్త : టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి నారాయణ స్వామి హత్య కేసులో నిందితులను ఎమ్మార్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎమ్మార్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెస్ట్ డీఎస్పీ నరసప్ప వెల్లడించారు. ఈ నెల 7వ తారీఖు టీటీడీలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన విశ్రాంతి ఉద్యోగి నారాయణ స్వామిని కొంత మంది హత్య చేశారన్నారు. మృతుడు నారాయణ స్వామి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. నిందితులు ఎమ్మార్‌పల్లి పాత మాదిగ వాడకు చెందిన ఆవులూరి హేమాద్రి (20), వెదురుకుప్పం మండలం పచ్చికాపలనాకి చెందిన గుడిమల్లం రమేష్ (47), ఎమ్మార్‌పల్లి పాత మాదిగపల్లికి చెందిన ఆవులూరి భారతి (51)లను రామానుజపల్లి చెక్‌పోస్టు వద్ద ఎమ్మార్‌పల్లి సీఐ సురేంద్రనాథరెడ్డి, ఎస్.ఐ వినోద్‌కుమార్ అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన రెండు కత్తులను ఒక కండువాను స్వాధీనం చేసుకున్నారు.

**మైనర్ బాలికను వేధిస్తున్నాడనే హత్య!**

నిందితులు ఆవులూరి హేమాద్రి, గుడిమల్లం రమేష్, ఆవులూరి భారతికి సమీప బంధువైన ఓ మైనర్ బాలికను మృతుడు నారాయణ స్వామి వివాహం చేసుకోవాలని వేధిస్తున్నాడని హత్య చేసినట్లు నిందితులు తెలిపారు. మృతుడు నారాయణ స్వామి తన బంగారు చైను పోయిందని నిందితులు దొంగలించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పోలీస్‌స్టేషన్‌కి తిప్పించుకున్నాడు. నారాయణ స్వామి మైనర్ బాలికను వివాహం చేసుకోవాలని నిందితులను అడిగాడు. నీ వయస్సు 60 సంవత్సరాలు, మైనర్ బాలికను ఎలా వివాహం చేసుకుంటావు అని మృతుడు నారాయణ స్వామిని నిందితులు ప్రశ్నించి, పెళ్ళికి వారు నిరాకరించారు. అంతే కాకుండా మైనర్ బాలిక స్నానం చేస్తున్న సమయంలో నారాయణ స్వామి కిటికీ నుంచి చూచేవాడని, ఈ విషయంగా నారాయణ స్వామికి నిందితుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదిన బాలిక రాత్రి 10 గంటల సమయంలో ఇంటి వద్ద ఉండగా నారాయణ స్వామి బాలికను చేయిపట్టుకుని ఇంటిలోపలికి లాక్కొని వెళుతుండగా ఆ విషయాన్ని నిందితులు గమనించారు. ఇది గమనించిన నారాయణ స్వామి వెంటనే నారాయణ స్వామి బాలిక చేయి వదిలి ఇంటిలోకి పారిపోయాడు. ఈ రోజు ఎలాగైనా నారాయణ స్వామిని చంపాలని నిందితులు పథకం పన్నారు. రాత్రి 11.30 సమయంలో నారాయణ స్వామి ఇంటి ముందు ఉంటున్న అత్త రాజమ్మ ఇంటికి అన్నం కోసం వెళ్ళడానికి రోడ్డులోకి వచ్చాడు. నిందితులు హేమాద్రి, రమేష్, భారతి అక్కడే కాపు కాసి కత్తులతో దాడి చేసి హత్య చేశారు.

# దుర్గసముద్రంలో వేడుకగా అర్జున తపస్సు



తిరుపతిరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రంలో వేలసిన ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి ఆలయంలో బుధవారం వేడుకగా అర్జున తపస్సు జరిగింది. శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి దేవస్థానంలో 40వ వార్షిక మహా భారత బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగుతున్న విషయం తెల్సిందే. కౌరవులతో యుద్ధం చేసేందుకు అర్జునుడు పాశుపతాస్త్రం కోసం తపస్సు చేసే ఘట్టం ఆధారంగా ఈ ఉత్సవం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అర్జునుడి ఉత్సవ మూర్తిని సుందరంగా అలంకరించి, ఊరేగింపుగా తపస్సు మాను వద్దకు తీసుకువచ్చి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులు, గ్రామ సర్పంచ్ మిట్టపల్లి ప్రసాద్‌రెడ్డి, మిట్టపల్లి సిద్దారెడ్డి, ఆదెం నాగిరెడ్డి, జ్యోతినాథ్‌రెడ్డి, జయకుమార్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులచే భక్తులకు సమాచారం : సిఐ



శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తిశ్రద్ధలతో వస్తున్న భక్తులు సరైన సమాచారం లేక నిలువుదోపిడీకి గురవుతున్న విషయం విదితమే. అయితే భక్తులకు అవసరమైన ఆలయ సమాచారాన్ని అందించేం దుకు సిఐ అంజూయాదవ్ నిర్ణయించుకున్నారు. ఈమేరకు శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద జరుగుతున్న నిలువుదోపిడీకి సంబంధించి ఆమె తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కూడా చర్చించినట్లు తెలిసింది. ఈ ప్రాంతానికి వస్తున్న భక్తులు అధికసంఖ్యాకులు తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి వస్తున్నారు. వీరి సౌకర్యార్ధం తెలుగు, హిందీ, కన్నడ, తమిళబాషల్లో ఫ్లెక్సీలను పోలీసుశాఖ ద్వారానే రూపకల్పన చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. సమాచార బోర్డులకు సంబందించి ఇప్పటికే సిఐ నెలరోజులకు పైగా దేవస్థానం అధికారులకు అభ్యర్థిస్తున్నారు. ఈనేపధ్యంలో అంజూయాదవ్ రైల్వేస్టేషన్‌లో దిగే ప్రయాణీకులకు, భక్తులకు ఆలయ సమాచారంతో పాటు భద్రతకోసం కానిస్టేబుల్‌ను కూడా నియమించామని ప్రణాళికలు సిద్ధంచేశారు. భిక్షాలగోపురం, జలవినాయక ఆలయం వద్ద సమాచారాన్ని అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం వద్ద నిలువుదోపిడీకి గురవుతున్న భక్తుల ఉదంతాలపై ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యుని దృష్టికి తెస్తున్న సిఐ అంజూయాదవ్ సమాచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి చర్చించనున్నారు. శ్రీకాళహస్తి డివైఎస్‌పి విశ్వనాథం సారధ్యంలో అడ్మిన్ ఎస్పీగా పదోన్నతి పొందిన సుప్రజను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో డిఎస్పీతో పాటు సిఐలు అంజూయాదవ్, భాస్కర్‌నాయక్, కృష్ణమోహన్, విక్రమ్, ఎస్ఐలు సంజీవకుమార్, మహేష్, వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.